క్లుప్తంగా

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



చెన్నూర్‌లో అగ్ని ప్రమాదాల్లో అసువులు బాసిన సిబ్బందికి నివాళులు

చెన్నూర్: పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా ఫైర్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన సిబ్బందికి అగ్నిమాపక అధికారి రాజేందర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రంజాన్ తోఫాల పంపిణీ

మంచిర్యాలటౌన్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే రంజాన్ కానుకలు(తోఫా)ను శనివారం జిల్లా కేంద్రంలోని షాదీఖానా ఫంక్షన్‌హాల్లో ఉదయం 11గంటల నుంచి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6గంటలకు ఎఫ్‌సీఏ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనుల నిలిపివేత



పని ప్రదేశం వద్ద ఎంపీడీఓ లక్ష్మయ్య

వేమనపల్లి: మండలంలోని దస్నాపూర్ గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న ఎంపీటీ(కుంట) పనులను ఎంపీడీఓ లక్ష్మయ్య వెళ్లి నిలిపివేశారు. సుమారు రూ.2లక్షల నిధులు కుంట నిర్మాణానికి మంజూరు కాగా మూడు రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న భూమిలో నిర్మిస్తున్నారని గ్రామానికి చెందిన కనక చామంతి, శైలజ విలేకరులు, అధికారులకు తమ గోడను వెల్లబోసుకున్నారు. అనాథలమైన తమ భూమిని ధ్వంసం చేస్తూ కుంట నిర్మాణం చేపట్టడం వల్ల తాము భవిష్యత్‌లో పంట నష్టపోయే ప్రమాదం ఉందని తెలపడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీఓ లక్ష్మయ్య పనులను నిలిపివేశారు. ఆయన వెంట ఎఫ్ఏ వెంకాగౌడ్‌లు ఉన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి

పాతమంచిర్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో ఈ నెల 16, 17, 18తేదీల్లో ఇఫ్టూ 7వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి తోకల తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమానికి కార్మికులు, మేధావులు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు అరుణ, నాయకురాళ్లు స్వరూప, రాజేశ్వరీ, రజియా, ఉమ, శ్రీలత పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	:దసరా
వెంకటేశ్వర	: రుద్రుడు
జెమిని సినిమా స్క్రీన్ 1 :	రుద్రుడు/దసరా
జెమిని సినిమా స్క్రీన్ 2 :	శాకుంతలం/బలగం
లక్సెట్టిపేట	
మహానంద	:రుద్రుడు
జన్నారం	
రాఘవేంద్ర	:రుద్రుడు
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	: రుద్రుడు
బెల్లంపల్లి	
రామకృష్ణ	: శాకుంతలం
బాలాజీ	: దసరా
సీసీసీ	
దేవి	: మీటర్
తిరుమల	: రుద్రుడు

- మంచిర్యాలటౌన్

అంబేద్కర్‌కు నివాళి



బెల్లంపల్లిలో నివాళులర్పిస్తున్న సుదర్శన్

భీమారంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు





జన్నారం: దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో...



నస్పూర్: మున్సిపల్ కార్యాలయం వద్ద...



చెన్నూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..



చెన్నూర్‌రూరల్: దుగ్నెపల్లిలో నివాళులు



మందమర్రిరూరల్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం



దొనబండలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు



మంచిర్యాలటౌన్: టీఎన్జీవోస్ భవన్‌లో...

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బీఆర్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేస్తూ, తన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పక్షాలు, దళిత, అంబేద్కర్ సంఘాల శ్రేణులు, సింగరేణి కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పలువురు తరలివెళ్లారు. జిల్లా కేంద్రంలో జగ్జీవన్‌రామ్ యువత ఆధ్వర్యంలో రకదానం చేశారు.





రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న కమిషనర్



తాండూర్: శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



జైపూర్‌లో ర్యాలీ తీస్తున్న దళిత సంఘాల నాయకులు, యువకులు



దండేపల్లి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, ఎంపీడీవో



జన్నాపూర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు



నెన్నెలలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏమాజీ



లక్సెట్టిపేట: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య



కోటపల్లి: మల్లంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ



కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



నీల్వాయిలో నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ శ్రేణులు



ప్రేమ్‌సాగర్ రావుతో పార్టీలో చేరిన నాయకులు

తాండూర్: మండలంలోని రేచినీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు(పీఎస్సార్)సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ప్రేమ్‌సాగర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి సూరం రవీందర్‌రెడ్డి, కాపర్తిసుభాష్, షేక్ అహ్మద్, వెంకాగౌడ్, ఏముర్ల శ్రీనివాస్, పొట్ట రాజేశం తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతి అందజేస్తున్న గ్రంథాలయ ఉద్యోగులు

మంచిర్యాలఅర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ సినిమావాడ పాఠశాలకు చెందిన అవినాష్ (ప్రథమ), జేపీహెచ్ఎస్ మంచిర్యాలకు చెందిన అజయ్(ద్వితీయ), జెడ్పీహెచ్ఎస్ మంచిర్యాలకు చెందిన జితేందర్‌సింగ్ (తృతీయ) బహుమతి సాధించగా, బహుమతులు అందజేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మురళీ, రామారావు, కృతిన్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై గుంత.. వాహనదారుల చింత

మందమర్రిరూరల్: మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని పొన్నారం వెళ్లే మార్గంలో రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

ఐకేపీ వీఓఏల వినూత్న నిరసన



దండేపల్లి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ..



బెల్లంపల్లిలో వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు

బెల్లంపల్లి: దీర్ఘకాలం నుంచి చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్న తమకు కనీస వేతనం రూ.26,000చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వ మనసును మార్చాలని కోరుతూ శుక్రవారం బెల్లంపల్లి మండల ఐకేపీ వీఓఏలు వినూత్న నిరసన తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని కాంటా చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఎంతగానో పాటుపడుతున్న తమకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని, ఎగువ శ్రేణి వారికి వేతనాలు పెంచి దిగువ శ్రేణి సిబ్బందిని విస్మరించడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలతో సరిచూస్తే ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనం రూ.3,900దేనికి సరిపోవడం లేదన్నారు. వెంటనే వేతనాలు చెల్లించే చర్యలు తీసుకుని ప్రతి ఉద్యోగి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులు అందజేయాలని, ప్రమాద బీమా రూ.20లక్షలు వర్తింపజేయాలన్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పోశం, గాయత్రి, వెంకటస్వామి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: ఐకేపీ వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి, వినూత్న నిరసన తెలిపారు. మా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడు అని వేడుకున్నారు.

ఆస్నాదలో ఆరోగ్య మేళా

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాదలో హెల్త్ సబ్‌సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీ ఉమారాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. వేసవిలో వచ్చే వ్యాధుల గురించి, అధిక ఉష్ణోగ్రతల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు తెలియజేశారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రోగులను పరీక్షించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజమణి, గాయత్రి, ఆశ కార్యకర్తలు మల్లీశ్వరి, రజిత, నాయకులు నరసింహాచారి, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చెన్నూర్: పట్టణంలోని మారుతీ హనుమాన్ మందిర్, కేఎఫ్‌సీ ఫ్రూట్ షాప్ పక్కన వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మేకల రామస్వామి, మామిడి బాపు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

భీమిని: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ బస్టాండ్ ప్రధాన కూడలి వద్ద ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీల్లోని వ్యాపారస్తులు, ప్రజలు ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి

జన్నారం: నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేసి, పూర్వ వైభవం తేవడానికి తనవంతుగా కృషి చేస్తానని టీడీపీ నియోజకవర్గం నాయకురాలు జుగునక సునీత అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. నేటికీ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఆరోపించారు. కనీస వసతులు కరువయ్యాయన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి, సమస్యలపై నిలదీస్తామన్నారు. సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



లక్సెట్టిపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986–87సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల పట్టణానికి చెందిన పోచయ్య అనారోగ్యానికి గురై మరణించగా, వారి కుటుంబానికి తమ వంతు సాయంగా రూ. 41వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మైలారపు సుధాకర్, అంజన్న, గఫూర్, అల్తాఫ్, శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ పాల్గొన్నారు.

డిజిటల్ సేవలకు మోక్షమెప్పుడో..!

- పంచాయతీల్లో ఇప్పటికే సోలార్ సిస్టం ఏర్పాటు
- అయినా అందని ఇంటర్‌నెట్ సౌకర్యం

చెన్నూర్‌రూరల్: పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన టీ ఫైబర్ కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. ప్రభుత్వం రెండేళ్ల క్రితం ఈ పథకం పనులు ప్రారంభించినా, ఇప్పటికీ అమల్లోకి రాలేదు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ సరఫరా కోసం సోలార్ సిస్టం ఏర్పాటు చేసింది. పట్టణాల్లో మాదిరిగానే ప్రతి మారుమూల పంచాయతీల్లోనూ సాంకేతిక సేవలు అందించాలనేది.. ఈ పథకం ఉద్దేశం కాగా, ఇందుకు అన్ని పంచాయతీలకు గతంలోనే మిషన్ భగీరథ పైప్‌లైన్‌తో పాటు నెట్‌కు సంబంధించిన ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లు కూడా వేశారు. పలు పంచాయతీల్లో సర్వర్లు, వాటికి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించారు. కానీ పంచాయతీలకు నెట్ కనెక్షన్ ఇవ్వక పోవడంతో ప్రజలకు డిజిటల్ సేవలు అందని ద్రాక్షగానే మిగులుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో మొత్తం 18మండలాలకుగాను 311 గ్రామ పంచాయతీలు ఉండగా పంచాయతీలకు ఫైబర్ ఆప్టికల్ కేబుళ్లను వేసి సిస్టంలను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, నెట్ కనెక్షన్ మాత్రం ఇవ్వక పోవడంతో పథకం ఉద్దేశం ప్రజలకు చేరడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామ పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నెట్ కనెక్షన్ ఇవ్వలేదు

గ్రామ పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందించేందుకు గాను అన్ని గ్రామపంచాయతీల్లో టీ ఫైబర్ ఆప్టికల్ కేబుళ్లను వేశారు. సోలార్ సిస్టం అమర్చారు. కానీ కనెక్షన్లు ఇవ్వలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటాం.

- వెంకటేశ్వర్ రావు, డీపీవో, మంచిర్యాల

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మంచిర్యాల: 9010299065, 9951602823
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
తిరుపతి, ACO - 7997958206
మంచిర్యాల : సల్మాన్‌ఖాన్ - 7995855506
చెన్నూర్ : కృష్ణ - 8309865990
బెల్లంపల్లి : సంపత్ - 7036227114
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899